నిఘా నీడలో పల్లెలు

● సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ
● ప్రతీ ఘటనను రికార్డు చేసే అవకాశం

మల్హర్: మండలంలో ప్రజల సహకారంతో ఆయా గ్రామాల్లో ప్రధాన కూడల్లో సీసీ కెమెరాలను పోలీసులు ఏర్పాటు చేస్తున్నారు. ఈ సీసీ కెమెరాలు కొయ్యూర్ పోలీస్ స్టేషన్‌లో డీవీఆర్, మానిటర్ అనుసంధానం చేస్తున్నారు. ఇప్పటి వరకు తాడిచర్ల 04, మల్లారం 06, పెద్దతూండ్ల 04, కొయ్యూర్ 06, రుద్రారం 02, అన్సాన్‌పల్లి 02, వల్లెకుంట 04 గ్రామంలో గ్రామానికి రూ.1లక్ష వ్యవయంతో 30 సీసీ కెమెరాలను కొయ్యూరు ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. మిగిలిన గ్రామాల్లోని సైతం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ సౌకర్యం లేని చోట ప్రధాన రహదారులపై తాడిచర్ల 4, ఇప్పలపల్లిలో 2, కిషన్‌రావుపల్లిలో 2, కొయ్యూరు పీవీనగర్ నాగులమ్మ ప్రదేశాల్లో సోలార్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.

24 గంటల రికార్డింగ్..

గ్రామాల్లో ప్రధాన కూడళ్లు, ఆయలాలు, పాఠశాలల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. దీంతో 24 గంటల వీడియో రికార్డు చేసి కొయ్యూర్ పోలీస్ స్టేషన్లలోని డీవీఆర్‌లో నిక్షిప్తం అవుతుంది. స్టేషన్‌లోనే కూర్చొని ఈ కెమెరాల ద్వారా గ్రామంలో జరుగుతున్న విషయాలు తెలుసుకునే అవకాశం ఉంది. గ్రామల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం చాలా మంచి పరిణామని గ్రామస్తులు అభిప్రాయ పడుతున్నారు.

నేరాల నియంత్రణకు దోహదం..

సీసీ కెమెరాలతో లైవ్‌లో చూడటంతో పాటు రికార్డింగ్ కూడా చేసుకునే అవకాశం ఉండటంతో నేరాల నియంత్రణకు ఎంతగానో దోహదం అవుతోంది. సీసీ కెమెరాల ఏర్పాటుతో గ్రామాల్లో అల్లర్లు జరిగే అవకాశం తక్కువగా ఉంటుంది. దీంతో పాటు తాగుబోతులు, ఆకతాయిల ఆగడాలకు కళ్లెం వేయవచ్చని పోలీసులు చెబుతున్నారు. గ్రామంలో దొంగతనాలు, దోపిడీలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నియంత్రించవచ్చని తెలుపుతున్నారు. గ్రామాల్లో ఏమైన సంఘటనలు చోటు చేసుకునప్పుడు సీసీ టీవీ ఫుటేజీ ఆధారంగా నిందితులను గుర్తించే అవకాశం ఉంటుంది.


పెద్దతూండ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయిస్తున్న ఎస్సై నరేష్


కొయ్యూరు పోలీస్ స్టేషన్‌లో సీసీ రికార్డులను పరిశీలిస్తున్న ఎస్సై


కిషన్‌రావు అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న సోలార్ కెమెరా

నేరాలను నియంత్రించవచ్చు



సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా భయంతో గ్రామంలో అలర్లు వంటివి చోటుచేసుకోకుండా ఉంటాయి. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, అసాంఘిక చర్యలు నివారించవచ్చు. ఇప్పటికే ఆయా గ్రామాల్లో 30 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. మిగితా గ్రామాల్లో త్వరలోనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం.

- వడ్లకొండ నరేష్, కొయ్యూరు ఎస్సై, మల్హర్

అవినీతి రహిత పాలనే ధ్యేయం


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

● ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

రేగొండ: అవినీతి రహిత పాలన అందించడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం కొత్తపల్లిగోరి మండలంలోని నిజాంపల్లి, గాంధీనగర్, కొత్తపల్లె గ్రామాల్లో దాదాపు రూ.3.86 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి కోసం ప్రజాప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో భూపాలపల్లిని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ రవికుమార్, తహసీల్దార్ వీరభద్రం, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు నాయిని సంపత్‌రావు, పుల్లూరి బాబురావు, సూదనబోయిన ఓంప్రకాశ్, పున్నం రవి, జోరు సుదన్సన్, సందెల మధుకర్, బైకని కుమార్, పత్తి తిరుపతి, జవాజీ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

మండలంలోని కొత్తపల్లి (బి) గ్రామంలో కనుకుంట్ల సంపత్‌రావు, గూడెపల్లి గ్రామంలో లింగంపల్లి రాఘవరావు, నిమ్మల రాధమ్మ, కొత్తపల్లిగోరి మండలంలోని నిజాంపల్లి గ్రామంలో లక్కర్సు మొగిళి, కొనరావుపేట గ్రామంలో పాంచాల ప్రకాశ్ పలు కారణాలతో ఇటీవల మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను సోమవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పరామర్శించారు. ఆయన వెంట సంపత్‌రావు, పున్నం రవి, బొజ్జం రవి, రామరావు, మధుకర్, రవితో పాటు తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

గోవిందరావుపేట: అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది గోవిందరావుపేట, లక్ష్మీపురం, బాలాజీ నగర్, మొద్దులగూడెం చెందిన పలువురు సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా చెక్కులు మంజూరయ్యాయి. దీంతో లబ్ధిదారులకు మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, నాయకులు కణతల నాగేందర్ రావు, పెండెం శ్రీకాంత్, భూక్య సారయ్య, జంపాల చంద్రశేకర్, భూక్య రాజు, వెంకటేశ్వరరావు, తుమ్మల శివ తదితర నాయకులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

టీషర్టుల పంపిణీ



కాటారం: మండలంలోని ప్రతాపగిరి గొంతెమ్మ గుట్టపై లక్ష్మీదేవర జాతర నేపథ్యంలో శంకరాంపల్లి నాయక్‌పోడు యువతకు సోమవారం మాజీ సర్పంచ్ అంగజాల అశోక్‌కుమార్ టీషర్టులను పంపిణీ చేశారు. సుమారు 30 మందికి టీషర్ట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముక్కెర తిరుపతి, బోనగిరి శ్రీకాంత్, కోటపల్లి శ్రీను, రంజిత్, రవి, మల్లేశ్, మహేశ్, రాజు, రవితేజ, కొలకాని లక్ష్మణ్ పాల్గొన్నారు.

అధ్యక్షుడిగా సిద్ధు ఎన్నిక



భూపాలపల్లి అర్బన్: ది సింగరేణి సివిల్ కాంట్రాక్టర్ అ సోసియేషన్ ఏరియా అధ్యక్షుడిగా సెగ్గం సిద్దు ఎన్నికయ్యారు. సోమవారం అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా సెగ్గం సిద్దు, ఉపాధ్యక్షుడిగా కోల రాజమల్లు, ప్రధాన కార్యదర్శిగా కెక్కర్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా చాగర్ల రమేష్, కోశాధికారిగా మధుసూదన్, కార్యవర్గ సభ్యులుగా సాంబశివరావు, పెరుమాండ్ల చంద్రమౌళి, గండి శ్రీనివాస్, మంగలపల్లి తిరుపతి ఎన్నికయ్యారు.

నాయీ బ్రాహ్మణ పట్టణ కమిటీ..



భూపాలపల్లి రూరల్: పట్టణ కేంద్రంలో నాయీ బ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షుడు మంథెన భూమయ్య అధ్యక్షతన సోమవారం సంఘం నూతన పట్టణ కమిటీని ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు రాజశేఖర్ తెలిపారు. పట్టణ అధ్యక్షుడిగా పందిళ్ల రమేశ్, గౌరవ అధ్యక్షుడిగా మురాహరి శంకర్, ప్రధాన కార్యదర్శిగా, వంగపల్లి సుదర్శన్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తంగళ్లపల్లి జ్ఞానేందర్, ఉపాధ్యక్షులుగా జంపాల తిరుపతి, పూదరి గోవర్ధన్‌ను ఎన్నుకున్నామన్నారు.

ఉత్తమ ఉద్యోగికి సన్మానం



చిట్యాల: మండల కేంద్రంలోని పౌరసరఫరాల శాఖలో సివిల్ సప్లై గోదాం ఇన్‌చార్జ్‌గా పని చేస్తున్న మండల కేంద్రానికి చెందిన గంగాదరి రాజు గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నాడు. దీంతో గోదాం హమాలీ సంఘం కార్మికులు సోమవారం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సరిగోమ్ముల సురేష్, కట్కూరి కుమార్, శీలపాక నాగరాజు, కట్కూరి శ్రీనివాస్, దాసారపు సృజన్, ఐలయ్య, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ తొలగింపు సరికాదు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని క్రాస్‌రోడ్డులో ఉన్న భక్తాంజనేయస్వామి హనుమాన్ ఆలయాన్ని 163 జాతీయ రహదారి రోడ్డు వెడల్పు కోసం తొలగించాలని చూడడం సరికాదని గండెపల్లి సత్యం, ఇర్సవడ్ల వెంకన్న, మల్లారెడ్డి, ప్రదీప్‌బాబు, తాడూరి రఘు, అలువాలశ్రీనివాస్, పెండ్యాల ప్రభాకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని భక్తాంజనేయస్వామి ఆలయం జాతీయ రహదారి వెడల్పునకు అడ్డుగా ఉందని గుడి, హనుమాన్ విగ్రహం తొలగించాలని నేషనల్ హైవే డీఈఈ కుమారస్వామి తెలిపారు. అయితే ఈ విషయాన్ని గ్రామస్తులంత కలిసి రోడ్డు వెడల్పును మరోమార్గం ద్వారా వెడల్పు చేసుకోవాలన్నారు. గుడిని తొలగించడం సాధ్యం కాదన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతినే అవకాశం ఉందని, దీనిపై పునరాలోచన చేయాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో గండెపల్లి నర్సయ్య, చక్రవర్తి, ప్రవీణ్, బట్టు రమేశ్, సప్పిడి రాంనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన జంపన్న నాయక్

ములుగు: బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, సామాజిక సేవాకార్యకర్త భూక్య జంపన్న నాయక్ సోమవారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో కలిసి ఇప్పటి వరకు నియోజకవర్గంలో చేపట్టిన సేవా కార్యక్రమాలపై వివరించారు. నాయకులు గుండారపు రాజుగంగపుత్ర, బాధావత్ రాజ్‌కుమార్, విక్రంయాదవ్, అన్నారపు నాగార్జున, ములుగు రాజన్న, వేణుగోపాల్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన


ర్యాలీ తీస్తున్న విద్యార్థులు, అధికారులు

కాళేశ్వరం: మహదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్‌వుడ్ కాన్సెప్ట్ హై స్కూల్‌లో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం పోలీస్, రవాణా, ట్రాన్స్‌పోర్ట్ శాఖల ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల విద్యార్థులతో ఫ్లెక్సీతో ప్రధాన రహదారులపై ర్యాలీ తీశారు. కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, డీటీఓ ఎండీ సంధాన్ ముఖ్య అతిథిలుగా హాజరై మాట్లాడుతూ.. రహదారిపై నడిచేటప్పుడు, వాహనాల్లో ప్రయాణించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. రోడ్డు భద్రతతో పాటు, మొబైల్ ఫోన్ వాడకం, మాదకద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాలను, క్రమశిక్షణతో పాటు పలు అంశాలను విద్యార్థులకు అర్థమయ్యేలా తెలిపారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ సీఐ రామచందర్ రావు, ఏవీఎంఐలు సుందర్‌లాల్, శ్రీనివాస్, మహదేవ్పూర్ ఎస్సై పవన్‌కుమార్, ట్రైనీ ఎస్సై అమూల్య, పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, పాఠశాల డైరెక్టర్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

● పీఆర్‌టీయూ టీఎస్ మండల అధ్యక్షుడు హకీం

టేకుమట్ల: ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పీఆర్‌టీయూ టీఎస్ మండల అధ్యక్షుడు హకీం ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కోసం ప్రభుత్వంప్రవేశ పెట్టిన సీపీఎస్ వల్ల ఉద్యోగులు తీవ్ర నష్టాలను చవి చూస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పప్పుల సునీల్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మియాపురం జగన్నాథం, ఉపాధ్యక్షుడు తోట మహేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు మేకల సదయ్య, కలాల ముత్యంరెడ్డి, మండల అసోసియేట్ అధ్యక్షుడు సోమిడి స్వామి, వరికోల్ ఉమాదేవి, పృధ్విరాజ్, రవిందర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

చిట్యాల: సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పీఆర్‌టీయు టీఎస్ మండల అధ్యక్షకార్యదర్శులు బండి శ్రీనివాస్, సూదం సాంబమూర్తి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గోవింద సత్యనారాయణ, సాంబారు రాంనారాయణ, కూచనపల్లి శ్రీనివాస్, బి. రమేష్, ఎండి. రహీంపాషా, జిల్లా ఉపాధ్యక్షుడు నూకల లింగయ్య, పీఆర్‌టీయు నాయకులు ఎస్.చిరంజీవి, నాగరాజ్ పాల్గొన్నారు.


చిట్యాల: వినతిపత్రం ఇస్తున్న ఉపాధ్యాయులు

రేగొండ: కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన యునైటెడ్ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పీఆర్‌టీయూటీఎస్ మండల అధ్యక్షుడు దుస్స సధాకర్ ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్వేతకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న డీఏ, పీఆర్సీలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల ప్రధానకార్యదర్శి మధుకర్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సతీష్, సాంబశివుడు, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు రంజాన్, ఉపాధ్యక్షుడు రవీందర్, శివప్రసాద్, రమేష్, మండల అసోసియేట్ అధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి, శ్రీలత, రాధాకృష్ణ, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.


మొగుళ్లపల్లిలో..


రేగొండలో..

మొగుళ్లపల్లి: ప్రభుత్వం సీపీఎస్‌కు బదులుగా ప్రవేశపెట్టిన యునైటెడ్ పెన్షన్ స్కీమ్ యుపీఎస్‌ను వ్యతిరేకిస్తూ పీఆర్‌టీయూ టీఎస్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని పాఠశాల ఉపాధ్యాయులు భోజనం విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. పీఆర్‌టీయూ టీఎస్ మండల అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శులు అనిల్ కుమార్, గడ్డం అనిల్ కుమార్, కృష్ణారెడ్డి, కుమారస్వామి, రవీందర్, చంద్రయ్య, విజయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ ఎరువులను విక్రయిస్తే కేసులు

● ఏఓ కల్యాణి

టేకుమట్ల: వ్యవసాయ ఉత్పత్తులైన నకిలీ ఎరువులను ఎవరైనా విక్రయిస్తే కేసులు తప్పవని మండల వ్యవసాయాధికారి కల్యాణి అన్నారు. మండలంలోని మందలోరిపల్లిలో నకిలీ వేప నూనెను విక్రయిస్తున్న వారిపై వ్యవసాయ శాఖ అధికారులకు రైతు మందల రాజిరెడ్డి ఫిర్యాదు చేశారు. దీంతో ఆదివారం రాత్రి రైతన్న క్రాప్ కేర్ కంపెనీ పేరుతో విక్రయించిన నకిలీ వేప నూనెను బాధిత రైతు నుంచి స్వాధీనం చేసుకుని విక్రయించిన నల్గొండ జిల్లా, చిట్యాలకు చెందిన బొంగు శ్రీలతపై సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏఓ ఫిర్యాదు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా నకిలీ మందులను విక్రయిస్తే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు, లేదా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. నకిలీ మందుల వల్ల రైతులు పంటలను కోల్పోవడమే కాకుండా ఆర్థికంగా తీవ్ర నష్టాలను చవి చూస్తారని అన్నారు. ప్రతీ రైతు ఎరువులను, పురుగు మందులను, విత్తనాలను అధికృత డీలర్ల వద్ద మాత్రమే విక్రయించాలన్నారు. ఆమె వెంట ఏఈఓ రాహుల్ ఉన్నారు.


నకిలీ వేప నూనెను పరిశీలిస్తున్న ఏఓ కల్యాణి

రెమ్యునరేషన్ డబ్బులు చెల్లించాలి

వెంకటాపురం(ఎం): సమగ్ర ఇంటింటా సర్వేలో పాల్గొని జిల్లాలోనే వెంకటాపురం మండలాన్ని ప్రథమ స్థానంలో నిలిపిన ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ ఇప్పటివరకు అందలేదని, వెంటనే డబ్బులను చెల్లించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎంపీడీఓ రాజుకు విజ్ఞప్తి చేశారు. రెమ్యునరేషన్ బిల్లు ఈకుబేర్‌కు వెళ్లిందని త్వరలోనే అకౌంట్లలో డబ్బులు పడతాయని ఎంపీడీఓ ఉపాధ్యాయులు సూచించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ అధికారిగా ఎంపికై ప్రశంస పత్రాన్ని అందుకున్న ఎంపీడీఓ రాజును ఉపాధ్యాయ సంఘాలు ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు జనగాం బాబురావు, బండి సురేష్, అడిచెర్ల రాజయ్య, పెండ్యాల సలేంద్రం, శ్రీనివాస్, కిషోర్, రమేశ్ పాల్గొన్నారు.


ఎంపీడీఓను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

కోడి గుడ్లు, గ్యాస్ సిలిండర్లు ఇవ్వాలి

జంపాల రవీందర్

ములుగు రూరల్: మధ్యాహ్న భోజన పథకంలో ప్రభుత్వం కోడిగుడ్లు, గ్యాస్‌సిలిండర్లను సరఫరా చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి కార్యాలయ ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తరగతులతో సంబంధం లేకుండా మధ్యాహ్న భోజనానికి విద్యార్థికి రూ.25 చెల్లించాలని అన్నారు. ప్రభుత్వం కోడి గుడ్డుకు రూ.5 చెల్లిస్తే మార్కెట్‌లో రూ.7 చెల్లించాల్సి వస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10 వేలు వేతనం అందించాలని అన్నారు. బండి నర్సయ్య, అంజాద్‌పాషా, ముత్యాల రాజు, సామల రమ, రాజకుమారి, శోభ, ప్రమీల, భారతి, భవాని, రాజేశ్వరి, కుమారి, శారద, వనజ, సమ్మక్క, మణెమ్మ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

నాయకుల సంబురాలు


సంబురాల్లో పాల్గొన్న నాయకులు

కాటారం: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగకు పద్మశ్రీ రావడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంథెన చిరంజీవి ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేసి పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేశ్, చీపెల్లి చిన్న, కడారి విక్రమ్, రామిళ్ల కిరణ్, శ్రీనివాస్, కొండయ్య, రాజేంద్రప్రసాద్, రామిళ్ల రాజు, సునీల్, సమ్మయ్య, స్వామి, పోశయ్య, రమేశ్, బాపుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని మానసపల్లికి చెందిన గంపల రవి అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని సోమవారం బీఆర్ఎస్ నాయకులు పరామర్శించి జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు ద్వారా రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మ మల్లారెడ్డి, ఖాజాపాషా, చంద్రబాబు, బోజారావు, రామకృష్ణ, గండెపల్లి నర్సయ్య, రమేశ్, రాజు, సంతోష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని నిరసన


నిరసన తెలుపుతున్న రైతులు, గ్రామస్తులు

కాటారం: అధిక విద్యుత్ లోడ్ కారణంగా ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం మండలంలోని శంకరాంపల్లిలో రైతులు, గ్రామస్తులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. శంకరాంపల్లి పాఠశాల వద్ద వ్యవసాయానికి సంబంధించి ట్రాన్స్‌కో అధికారులు 63 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయగా 15 బోరు మోటార్లు నడుస్తున్నట్లు తెలిపారు. లోడు ఎక్కువ అవడంతో కొన్ని రోజులుగా విద్యుత్ సమస్య తలెత్తుతున్నట్లు పేర్కొన్నారు. దీంతో సాగు, తాగు నీటికి ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై పలుమార్లు ట్రాన్స్‌కో ఏడీ, ఏఈఈకి ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించడం లేదన్నారు. 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని రైతులు, గ్రామస్తులు డిమాండ్ చేశారు. రైతులు సంతోష్, బతుకమ్మ, సమ్మయ్య, రాజయ్య, గౌరయ్య, స్వామి, ఓదేలు, శంకరయ్య, నర్సయ్య ఉన్నారు.

యువత రాజకీయాల్లోకి రావాలి

వెంకటాపురం(కె): బహుజన యువత రాజకీయాల్లోకి రావాలని బహుజన సమాజ్ వాది పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్‌చార్జ్ తడికల శివకుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఆలుబాక గ్రామంలో బీఎస్పీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బహుజన సమాజ్ పార్టీలో జనాభా దామాషా ప్రకారం అవకాశాలు ఉంటాయని అన్నారు. అనంతరం పార్టీలో చేరిన వారిని కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పరవీణ్, కేశవరావు, కంతి కుమార్, గణేష్ తదితరులు ఉన్నారు.

ఐదేళ్లలో అభివృద్ధి శూన్యం

భూపాలపల్లి అర్బన్: మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డులో ఐదేళ్ల కాలంలో వార్డు కౌన్సిలర్ చేసిన అభివృద్ధిపై శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని సీపీఐ వార్డు ఇన్‌చార్జ్ క్యాతరాజు సతీష్ డిమాండ్ చేశారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఐ బీ ఫామ్‌పై గెలిచి సంవత్సరం గడవకముందే అప్పటి అధికార పార్టీలోకి చేరినట్లు తెలిపారు. వార్డులో చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. అభివృద్ధి చేయకుండా వార్డు సమస్యలను విసర్మించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు తిరుపతి, యాకూబ్‌పాషా, వెంకటేశ్వర్లు, శివ, పాష, బిలిసింగ్, శ్రావణ్ పాలొన్నారు.


మాట్లాడుతున్న సతీశ్